## :: “శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం” ::

### :: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారి సంకీర్తన – 22.01.2023 ::

### :: గానం : శ్రీ పారుపల్లి శ్రీరంగనాథ్, శ్రీమతి విజయలక్ష్మి – శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::

**01.** పల్లవి :
నేనెందు వోయే తా నెందు వోయే । రానీలే రానీలే రానీలే ॥
మీనైన నాఁటి తన మిడుకెల్ల దిగవలె । కానీలే కానీలే కానీలే ॥

**02.** చరణం :
తలచూపే నాఁటి తలఁపెల్ల దిగవలె । తలచనీ తలచనీ తలచనీవే ॥
కిరియైన నాఁటి తన కిటుకెల్ల దిగవలె । తిరుగనీ తిరుగనీ తిరుగనీవే ॥
॥ నేనెందు ॥

**03.** చరణం :
హరియైన నాఁటి అదటెల్ల దిగవలె । జరగనీ జరగనీ జరగనీవే ॥
వడుగైన నాఁటి తన వస విడువంగా వలె । తడవనీ తడవనీ తడవనీవే ॥

**04.** చరణం :
కలుషించే నాఁటి కడమెల్ల దిగవలె । అలుగనీ అలుగనీ అలుగనీవే ॥
సతిఁ బాసే నాఁటి చలమెల్ల దిగవలె । తతిగానీ తతిగానీ తతిగానీవే ॥
॥ నేనెందు ॥

**05.** చరణం :
ముసలైన నాఁటి ముసుపెల్ల దిగవలె । విసుగనీ విసుగనీ విసుగనీవే ॥
మానైన నాఁటి తన మదమెల్ల దిగవలె । పోనీవే పోనీవే పోనీవే ॥

**06.** చరణం :
కలికైన నాఁటి గజరెల్ల దిగవలె । చెలగనీ చెలగనీ చెలగనీవే ॥
వేడుకతో నాఁటి వేంకటాపతి నమ్ముఁ । కూడనీ కూడనీ కూడనీవే ॥
॥ నేనెందు ॥

\- - -